# నక్క మరియు కాకి

ఒక నక్క, చెట్టు మీద ఉన్న కాకిని చూసింది. ఆ కాకి నోటిలో ఒక జున్ను ముక్క ఉన్నది.

నక్క, కాకి ఉన్న చెట్టు కొమ్మ దగ్గరికి వచ్చి, కాకితో-" ఓ కాకమ్మ, ఈ రోజు నీవు చాలా అందంగా ఉన్నావు. నీ ఈకలు, కన్నులు తళతళ మెరుస్తున్నాయి" అని అన్నది.

"ఇంకనూ నీ స్వరము అన్ని పక్షుల కంటే ఎంతో మధురంగా ఉన్నది. నాకు నీ కమ్మని స్వరంతో ఒక పాట పాడి వినిపిస్తే, పక్షులలో కెల్లా నీవే మహారాణివని ప్రకటిస్తాను" అని అన్నది.

ఆ నక్క మాటలకు పొంగిపోయిన కాకి పాట పాడుదామని తలను అటు ఇటు కదిల్చి, తన నోటిని తెరిచింది. వెంటనే కాకి నోటిలో ఉన్న జున్ను ముక్క కిందికి జార విడిచింది. ఆ జున్ను ముక్కను నక్క అందుకొని పోయింది. పాపం కాకి బాధ పడ్డది.

ms badi.com

LIVEWORKSHEETS